


# కరపత్రం

SINCE 2014

సోమవారం జూన్ 16 2025 | సంపుటి :0 | సంచిక :241 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



## ప్రభుత్వ బడుల్లో అత్యాధునిక సాంకేతిక బోధన..

# ఎన్జీవోలతో విద్యాశాఖ ఒప్పందం

» సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యాశాఖ 6 ప్రముఖ ఎన్జీవోలతో ఎంవోయూ.
» ఉచితంగా ఆధునిక టెక్ బోధన ప్రభుత్వ పాఠశాలలకు.
» భాగస్వామి సంస్థలు: ఏక్ స్టెప్, ప్రజ్వల, ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, పైజామ్, ఎడ్యుకేట్ గర్ల్స్.
» 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ బోధన.
» ఏక్ స్టెప్ 540 పాఠశాలల నుంచి 5,000 పాఠశాలలకు విస్తరణ.
» విద్యా నాణ్యత మెరుగుదల లక్ష్యం.


హైదరాబాద్:
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎన్‌జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంవోయూలు కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఎంవోయూ కుదుర్చుకున్నట్టు విద్యాశాఖ తెలిపింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను ప్రభుత్వం కల్పించనుంది. ఇందుకు నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలో ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తోన్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోనే ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకొంది. రాష్ట్రంలో విద్యా నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజాప్రభుత్వం అమలు చేస్తోన్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు వివిధ సంస్థలు ముందుకొస్తున్నాయని ప్రభుత్వం తెలిపింది. నందన్ నీలేకని నేతృత్వంలో ఏక్ స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ఫ్లాట్‌ఫామ్‌తో 540 పాఠశాలల్లో పనిచేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది.




## ఇండియాలో లిక్కర్ తాగే టాప్ 10 రాష్ట్రాలు ఇవే.. తెలంగాణ ఎన్నో స్థానంలో ఉందంటే...

భారతదేశంలో దాదాపు 16కోట్ల మంది మద్యం సేవిస్తున్నారు. ఇందులో ఇందులో 6 కోట్ల మంది మద్యానికి బానిసలుగా మారారని ఓ నివేదిక ద్వారా తెలుస్తుంది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ప్రకారం మద్యం సేవించే వారిలో . పురుషులు .. స్త్రీలు కూడా ఉన్నారు. వీరి వయస్సు 18 నుంచి 49 ఏళ్ల మధ్య ఉంటుందని నివేదికద్వారా తెలుస్తుంది. తెలంగాణ రెండో స్థానంలో ఉండగా మొదటి స్థానంలో అరుణాచల్ ప్రదేశ్.. పదో స్థానంలో మేఘాలయ ఉంది. (నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-) నివేదిక ప్రకారం ..మద్యం సేవించే 10 రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, తెలంగాణ ,సిక్కిం, గోవా, మణిపూర్, జారండ్, ఛత్తీస్ ఘడ్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాలు మద్యంసేవించే రాష్ట్రాలుగా టాప్ టెన్ జాబితాలో ఉన్నాయి.

2 లో



## వినాయక విగ్రహం తరలిస్తుండగా కరెంట్ షాక్..ఇద్దరు మృతి..ఏడుగురి పరిస్థితి విషమం

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో విషాదం చోటుచేసుకుంది. వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో కరెంట్ షాక్ తో ఇద్దరు మృతి చెందగా..మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్: మంత్రి పొంగులేటి



ఖమ్మం:
ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవుతుందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాల ముఖ్యనేతలతో మంత్రి సమావేశం నిర్వహించారు.స్థానిక ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందని.. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పొంగులేటి సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ముందుకెళ్లాలని చెప్పారు. గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామన్నారు. వారం రోజుల్లో 'రైతు భరోసా', సన్నాలకు బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నేతలదేనని చెప్పారు.




## తెలంగాణ సెంటిమెంట్ తో కేసీఆర్ లక్షల కోట్లు సంపాదించాడు: మంత్రి వివేక్

మంచిర్యాల:
మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం సండ్రోన్ పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్దిదారులకు అందజేసిన మంత్రి వివేక్ కేసీఆర్ పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ 100 ఎకరాల్లో కేసీఆర్ ఫామ్ హౌస్ కట్టుకున్నాడు కానీ నిరుపేదలు గుర్తుకు రాలేదని అన్నారు. ఏ ఒక్క నిరుపేదకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని.. తెలంగాణ సెంటిమెంట్ తో కేసీఆర్ లక్షల కోట్లు సంపాదించాడని అన్నారు మంత్రి వివేక్.

2లో..

## బనకచర్ల .. రాజకీయాలకు తావులేకుండా కృషి చేస్తే తోడుగా ఉంటాం: హరీశ్‌రావు



హైదరాబాద్:
గోదావరి-బనకచర్లపై అపెక్స్ కౌన్సిల్ సమావేశమయ్యేలా చూడాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు కోరారు. వీలైనంత త్వరలో అఖిలపక్ష సమావేశం, శాసనసభ సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. సాగునీటికి సంబంధించిన అంశాలపై ఉత్తమ్‌కు హరీశ్‌రావు లేఖ రాశారు."రాష్ట్ర తాగునీటి అంశాలపై అందరి అభిప్రాయాలతో ఒక విధానపరమైన నిర్ణయం తీసుకువాలి. గోదావరి-బనకచర్లతో తెలంగాణ వాటాకు గండిపడే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఇంకా అనుమతి ఇవ్వలేదు. బనకచర్లకు కేంద్రం అనుమతిస్తే రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటాయి. రాష్ట్ర ప్రాజెక్టులకు కేటాయించిన 969 టీఎంసీలపై హక్కులు ఇంకా సాధించుకోలేదు. ఏపీ చేపట్టే ఏ కొత్త ప్రాజెక్టుకైనా అనుమతిస్తే అది ఆత్మహత్య సదృశ్యమే అవుతుంది. బనకచర్లతో ఏపీ 200 టీఎంసీలను తరలించాలని చూస్తోంది. కృష్ణాలో 112.5 టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని కోరాలి. ఈ వాటాకు ఏపీ అంగీకరిస్తే బనకచర్లను పరిశీలించవచ్చని ఇంజినీర్లు భావిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. రాజకీయాలకు తావులేకుండా కృషి చేస్తే ప్రభుత్వానికి భారాస తోడుగా ఉంటుంది"అని హరీశ్ రావు తెలిపారు.

## బీసీలకు రిజర్వేషన్ ఇవ్వకుండా స్థానిక ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు?: శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్:
స్థానిక ఎన్నికలు రాబోతున్నాయని ప్రకటించడం బీసీలకు చేస్తున్న అన్యాయమని భారాస నేత, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధానితో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రిజర్వేషన్లపై బీసీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దగా చేస్తోందని దుయ్యబట్టారు. బిల్లును కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. రిజర్వేషన్ ఇవ్వకుండా స్థానిక ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ప్రజలను మళ్లీ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అక్కరకు రాని పదవులే బీసీలకు ఇస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ చెప్పారు.

## కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు ఎంపీ అరవింద్ వినతి



హైదరాబాద్:
ఫోన్ ట్యాపింగ్ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎంపీ అరవింద్ పీటీఐతో మాట్లాడిన సందర్భాన్ని ఎక్స్‌లో షేర్ చేశారు.

2లో..

## బాసరలో విషాదం.. గోదావరి నదిలో మునిగి నలుగురు యువకులు మృతి



బాసర:
బాసరలో విషాదం చోటు చేసుకుంది.. గోదావరి నదిలో మునిగి నలుగురు భక్తులు మృతి చెందారు. పుణ్యస్నానాల కోసం వచ్చిన యువకుల మరణం వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. ఆదివారం ( జూన్ 15 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.హైదరాబాద్ కు చెందిన నలుగురు యువకులు అమ్మవారి దర్శనం కోసం వచ్చి గోదావరిలో తేలిన ఇసుక మెట్ల దగ్గర స్నానం చేస్తుండగా... అక్కడున్న లోతైన ప్రాంతంలో మునిగి గల్లంతైనట్లు తెలుస్తోంది. మృతదేహాలను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. మృతి చెందిన యువకులు హైదరాబాద్ లోని చింతల్ బజార్ నుంచి 18 మంది బృందంగా బాసరకు వచ్చినట్లు తెలుస్తోంది. రాజస్థాన్ కు చెందిన మూడు కుటుంబాలు పుణ్యస్నానాలు ఆచరిస్తుండగా ఘటన చోటు చేసుకుంది. యువకుల మరణంతో వారి కుటుంబసభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## గాయత్రి బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి




**సూర్యాపేట జిల్లా కరపత్రం ప్రతినిధి జూన్ 15**
గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సేవలను వినియోగించుకొని ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం పాత మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గాయత్రి బ్యాంకు 65 వ బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలకు ఈ బ్యాంకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. బ్యాంకు అందిస్తున్న బీమా సౌకర్యాలను వినియోగించుకోవాలని, నగదు రహిత సేవల మూలంగా ప్రజలకు కలిగే ప్రయోజనాలు,సైబర్ నేరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు,విద్యా రుణాలు, వాహన రుణాలు మొదలైనవి పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టెక్స్ టైల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గండూరి శంకర్, శ్రీరామ్ సేవ ట్రస్ట్ అధ్యక్షులు తోట శ్యాంప్రసాద్, ఐఎంఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆనంద్ దండ్గే, కిరాణం ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షులు వెన్నె రామచంద్రారెడ్డి,వ్యాపారవేత్త తోట సీతారాం ప్రసాద్,బ్యాంక్ మేనేజర్ తాడేపల్లి రవికుమార్,రీజినల్ హెడ్ శ్రీనివాసులు,లక్ష్మి,తిరుపతి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కు పుస్తకం బహుకరించిన డి ఎల్ మాల- అంగుళి మాల



**నిజామాబాద్, కరపత్రం ప్రతినిధి జూన్ (15)**
ఆర్మూర్ పట్టణంలోని ఈ ఆర్ ఫౌండేషన్ ప్రముఖ చార్టెడ్ అకౌంట్ ఈరవత్రి రాజశేఖర్ ను సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కోఆర్డినేటర్ అంబేద్కర్ యువజన సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు డిఎల్ మాల మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవతి రాజశేఖర్ కు, కార్యకర్తలను నాయకులను ఎలా తయారు చేసుకోవాలి. సిద్ధాంత పుస్తకాన్ని డిఎల్ మాల బావుకరించారు. వారు మాట్లాడుతూ బహు జనులకు రాజ్యాధికారం అత్యవసరం, అనివార్యం అని బీసీలు ఎమ్మెల్యేలు కావాలి అనే నినాదం ప్రజల్లో మారుమోగుతుందని మన వాటా దిశగా మనం అడుగులు వేయాలని డిఎల్ మాల అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మోర్తాడ్ మండల అధ్యక్షులు అంగుళి మాల, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 17న ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణు గోపాలస్వామి భూముల కౌలు పెంపుదల సమావేశం



**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కరపత్రం ప్రతినిధి జూన్ 15**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ శ్రీ ఆది వరహా లక్ష్మీనరసింహస్వామి వేణుగోపాల స్వామి దేవస్థానం బూరుగడ్డ వ్యవసాయ భూములు కౌలుకు చేయుచున్న కౌలు రైతులతో కౌలు పెంపుదల సమావేశము దేవాలయ ప్రాంగణం న జూన్ 17న మంగళవారం ఉదయం 11 గంటలకు దేవస్థాన ధర్మకర్తల మండలి మరియు కార్యనిర్వహణాధికారి నిర్ణయించి కౌలుదారులకు తెలియజేయడం జరిగినది సమావేశమునకు సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉమ్మడి నల్లగొండ జిల్లా వారు హుజూర్నగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు తహసీల్దార్ ని కూడా ఆహ్వానించడం జరిగినది. ప్రస్తుతం సంవత్సరమునకు ఎకరానికి ఒక ఇంటికి 4000 రూపాయలు కౌలు ఉన్నది ఇట్టి కౌలు పెంపుదల హాజరైన వారి సమక్షంలో నిర్ణయం చేయబడునని కౌలుదారులు తప్పనిసరిగా కార్యక్రమంలో పాల్గొనాలని కార్యనిర్వహణాధికారి మరియు దేవస్థాన ధర్మకర్తల మండలి ప్రకటన ద్వారా తెలియపరిచారు

## వినాయక విగ్రహం తరలిస్తుండగా కరెంట్ షాక్..ఇద్దరు మృతి..ఏడుగురి పరిస్థితి విషమం

మొదటిపేజీ తరువాయి
అసలేం జరిగిందంటే..పట్టణంలోని వినాయక విగ్రహ తయారీ కేంద్రంలో తయారు చేసిన గణపతి విగ్రహాలను ఒక చోట నుంచి మరో చోటకు తరలిస్తున్న సమయంలో వీధిలో పైన ఉన్న 33 kv వైర్లు తగలడంతో ప్రమాదం జరిగింది. అక్కడే ఉన్న స్థానికులు వెంటనే వైర్లను కర్ర సాయంతో పైకి లేపారు. ఈ ఘటనలో గాయపడ్డ తొమ్మిది మందిలో ఆస్పత్రికి తరలించే లోపే ఇద్దరు మృతి చెందారు. మరో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది.ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. చనిపోయిన వారిలో ఇద్దరు బాలాజీ కళా ఆర్ట్స్ వినాయక తయారీ ఓనర్ అల్వాల వినోద్ తో పాటు మరో వర్కర్ నెలూట్ల బంటిగా గుర్తించారు. గాయపడిన వారిలో ఇద్దరు మహారాష్ట్ర, ఇద్దరు యూపీ వాసులు ఉన్నారు.

### కరెంట్ షాక్ కు గురైన తొమ్మిది మంది

**1) అల్వాల వినోద్(కోరుట్ల)మృతి**
**2) అల్వాల నితిన్(కోరుట్ల)**
**3)వెంకట్ రెడ్డి(కోరుట్ల)**
**4) నెల్లుట్ల బంటి(అర్బన్ కాలనీ కోరుట్ల) మృతి**
**5) నెల్లుట్ల కృష్ణ (అర్బన్ కాలనీ కోరుట్ల)**
**6)సాయినాథ్(మహారాష్ట్ర)**
**7)హనుమంతు(మహారాష్ట్ర)**
**8) ఆకాష్( యూపీ)**
**9) రోషన్ (యూపీ)**

## తెలంగాణ సెంటిమెంట్ తో కేసీఆర్ లక్షల కోట్లు సంపాదించాడు: మంత్రి వివేక్

మొదటిపేజీ తరువాయి
కేసీఆర్ లక్ష్యం కమిషన్లు వచ్చే పథకాలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చేవాడుని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు 600 చదరపు గజాల్లో కట్టుకుంటేనే ఇందిరమ్మ ఇంటి అర్హత ఉంటుందని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పిన వాగ్దానం నెరవేరుస్తుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు వివేక్.


## కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు ఎంపీ అరవింద్ వినతి

మొదటిపేజీ తరువాయి
' కేసీఆర్ ప్రభుత్వంలో నా ఫోన్ ట్యాప్ చేశారంటూ వస్తున్న వార్తలు ఆందోళన కల్గిస్తున్నాయి. నాపై మానసికంగానే కాదు.. శారీరకంగానూ కేసీఆర్ ప్రభుత్వం దాడి చేయించింది. ఇది రాజకీయ ఎజెండా మాత్రమే కాదు.. ఇది నేరపూరితమైన దాడి. ఫోన్ ట్యాపింగ్ ద్వారా కేవలం ఫోన్ కాల్స్‌లోకే కాదు బెడ్ రూమ్‌లోకి, బాత్రూమ్‌లోకి చట్టవిరుద్ధంగా చొరబడ్డారు. నాపై వ్యతిరేకంగా ప్రచారం చేసేందుకు ప్రభుత్వ నిఘా వ్యవస్థను ప్రైవేటు నిఘా వ్యవస్థగా వాడుకుంది గత ప్రభుత్వం. ఇది ప్రజాస్వామ్యం జరిగిన దాడిగా చూడాలి. తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు ఈ విషయంలో చొరవ తీసుకుని కేంద్ర విచారణ సంస్థలతో దర్యాప్తు చేపట్టాలి' అని అరవింద్ కోరారు.

## ఇండియాలో లిక్కర్ తాగే టాప్ 10 రాష్ట్రాలు ఇవే.. తెలంగాణ ఎన్నో స్థానంలో ఉందంటే...

మొదటిపేజీ తరువాయి
అత్యధికంగా మద్యం సేవించే రాష్ట్రాల్లో అరుణాచల్ ప్రదేశ్ పేరు మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ 52.7 శాతం మంది పురుషులు.. 24.2 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు. ఈ జాబితాలో రెండో స్థానంలో తెలంగాణ ఉంది. 43.3 శాతం మంది పురుషులు.. 6.7 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు. వీరిలో 13.7 శాతం మంది నిత్యం మద్యం సేవిస్తున్నారు.
మూడో స్థానంలో ఉన్న సిక్కింలో 39.8 శాతం మంది పురుషులు.. 16.2 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు. NFHS విడుదల చేసిన ఈ జాబితాలో నాలుగో స్థానంలో గోవా ఉంది. 36.9 శాతం మంది పురుషులు.. 5.5 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు. . వీరిలో నిత్యం తాగేవారి సంఖ్య 6 శాతం మంది ఉన్నారు. 5వ స్థానంలో మణిపూర్ ఉంది. ఇక్కడి జనాభాలో 37.5 శాతం మంది పురుషులు.. 0.9 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు. ఇక జారండ్ ఆరో స్థానంలో ఉన్న జనాభాలో దాదాపు 35శాతం మంది పురుషులు.. 6.1 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు. . ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం 7వ స్థానంలో ఉంది. 34.8 శాతం మంది పురుషులు.. 5 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారని నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే (NFHS) నివేదిక తెలిపింది.
ఇక 8వ స్థానంలో ఉన్న త్రిపురలో పురుషులు 33.1 శాతం మంది.. స్త్రీలు 6.2 శాతం మంది లిక్కర్ తాగుతున్నారని ఓ నివేదిక ద్వారా తెలుస్తుంది. తొమ్మిదవ స్థానంలో హిమాచల్ ప్రదేశ్ 31.9 శాతం మంది పురుషులు.. 6.2 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు. మేఘాలయలో దాదాపు 10 శాతం మంది మద్యం సేవిస్తున్నారు.32.4 శాతం మంది పురుషులు.. 1.5 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు.

## భారత్‌లో కోరలు చాస్తోన్న కరోనా మహమ్మారి - తెలుగు రాష్ట్రాల్లో ఎన్ని కేసులున్నాయంటే..?



దేశంలో కరోనా కలవరం సృష్టిస్తోంది. రోజురోజుకు చాపకింద నీరులా వ్యాపిస్తోంది. దేశ వ్యాప్తంగా కరోనా కేసులు 7500లకు చేరువలో ఉన్నాయి. గడిచిన 24గంటల్లో 10మంది కొవిడ్‌తో చనిపోయారు. ఢిల్లీలో ముగ్గురు, కేరళలో ఐదుగురు, మహారాష్ట్రలో ఇద్దరు కరోనాతో మృతి చెందినట్లు అధికారులు చెప్పారు. ఇప్పటి వరకూ 97మంది కరోనా కాటుకు బలయ్యారు. అత్యధికంగా కేరళలో 28మంది, మహారాష్ట్రలో 27మంది, ఢిల్లీ, కర్నాటకలో 11మంది చొప్పున మరణించారు. తమిళనాడులోను 7మంది కరోనాతో చనిపోయారు. ఇప్పటివరకూ దేశంలో 7383 కరోనా కేసులు నమోదయ్యాయి. కేరళలో 2007, గుజరాత్‌లో 1441, వెస్ట్ బెంగాల్ 747, ఢిల్లీ 682, మహారాష్ట్ర 578, కర్నాటక 573, తమిళనాడు 243, రాజస్థాన్ 192 అత్యధికంగా కేసులు నమోదయ్యాయి.
ఇక తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌లో 101, తెలంగాణలో తొమ్మిది కరోనా కేసులు నమోదయ్యాయి. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వివరాల ప్రకారం.. 24గంటల్లో 212 మందికి కొవిడ్ పాజిటివ్‌గా తేలింది. దేశంలో నమోదైన మొత్తం కేసుల్లో ఢిల్లీ రెండోస్థానంలో ఉంది. కొవిడ్ కేసులకు కొత్త వేరియంట్ కారణమని భావిస్తున్నారు అధికారులు. వాటితో అంతగా ప్రమాదమేమీ లేదని.. గతంలో వేరియంట్ల తరహాలో ప్రాణాంతకం కావని పేర్కొన్నారు. అయితే, వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు, ఇప్పటికే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కొవిడ్ కేసులు పెరుగుతున్నాయని ఆందోళన చెందాల్సిన పని లేదని నిపుణులు పేర్కొంటున్నారు. జలుబుతో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో బాధపడుతున్న రోగులు వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకొని.. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు.. అధికారుల అలర్ట్..




విమాన ప్రయాణం.. అంటేనే ప్రజలు ఉలిక్కి పడుతున్నారు. ఎందుకంటే.. గత కొన్ని రోజులుగా జరుగుతున్న విమాన ప్రమాదాలు, విమానానికి బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. మరోవైపు, ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు, గతకొంతకాలంగా ఎయిర్ ఇండియా విమానాల్లో తరచూ సాంకేతిక సమస్యలతో నిలిచిపోతున్న సంఘటనలు కూడా ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఈ క్రమంలోనే జూన్ 12న అహ్మదాబాద్ లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన సంఘటన యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది. విమానం టేకాఫ్ తీసుకున్న నిమిషాల వ్యవధిలోనే కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో 274 మంది వరకు మరణించారు.ఇలాంటి విమాన ప్రమాదాలు ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా ఓ విమానానికి బాంబు బెదిరింపు కాల్ కలకలం రేపింది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కు వస్తున్న విమానంకు బాంబు బెదిరింపు వచ్చింది. జర్మనీ నుంచి హైదరాబాద్ లోని శంషాబాద్ వినాశ్రయానికి వస్తున్న లుఫ్తాన్సా ఎయిర్లైన్స్ LH 752 విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో ఆ విమానాన్ని రొమానియా నుంచి ఫ్రాంక్ఫర్ట్ (జర్మనీ) ఎయిర్ పోర్టుకు తిరిగి తీసుకెళ్లారు. కాగా, ఈ ఘటనపై సంబంధిత అధికారులు అలర్ట్ అయ్యారు. బెదిరింపు కాల్ పై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉంటే, అహ్మదాబాద్ దుర్ఘటన జరిగిన మూడు రోజుల అనంతరం గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ మృతదేహాన్ని గుర్తించినట్లు అధికారులు ధృవీకరించారు. డీఎన్ఏ పరీక్షల ద్వారా ఆయన భౌతికకాయాన్ని నిర్ధారించినట్లు గుజరాత్ హోంమంత్రి హర్ష్ సంఘ్వీ వెల్లడించారు. ఈ ఘోర ప్రమాదంలో మరణించిన వారిని గుర్తించే ప్రక్రియ అధికారులకు పెను సవాలుగా మారింది. మృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉండటంతో, వారి ఆనవాళ్లను పట్టి బంధువులకు అప్పగించడం అత్యంత కష్టతరంగా తయారైంది.

## హైదరాబాద్ నడిబొడ్డున తియ్యటి విషం



హైదరాబాద్‌లో పలు స్వీట్ షాప్స్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు నిర్వహించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి. కర్ణ ఆదేశాలతో 69 స్వీట్ షాప్స్ లో తనిఖీలు చేశారు ఫుడ్ సేఫ్టీ అధికారులు. ఎక్స్ పైర్ అయిన ఫుడ్ ఇంగ్రీడియంట్స్ వాడుతున్నట్లు గుర్తించారు. హైదరాబాద్ శివారు ప్రాంతాలే కాదు.. నగరం నడిబొడ్డున కూడా కల్తీ మాఫియా పడగ విప్పింది. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. నెలలు తరబడి మగ్గిన ముడి పదార్థాలు, అపరిశుభ్ర వాతావరణం, ఫ్లేవర్ల కోసం రంగులు వాడుతూ.. అక్రమార్జన కోసం ఎంతకైనా తెగిస్తున్నారు. కల్తీ, అపరిశుభ్ర వాతావరణలో మిఠాయిలు, కేక్‌లు తయారు చేసే కేంద్రాలపై తాజాగా అధికారులు దాడులు నిర్వహించారు. అక్కడ ఉన్న పరిస్థితులు చూసి అధికారులు సైతం ఆశ్చర్యపోయారు.నాణ్యతా ప్రమాణాలపై నిర్లక్ష్యం వహిస్తుండటంతో 10 స్వీట్ షాపులు సీజ్ చేశారు. LB నగర్ సర్కిల్‌లో 3, RC పురం సర్కిల్‌లో 2 షాపులు సీజ్ చేశారు. కొత్తపేట, చార్మినార్, రామంతపూర్, శేరిలింగంపల్లి సర్కిల్, అల్వాల్‌లో ఒక్కో షాపుకు తాళం వేశారు. స్వీట్ షాపుల్లో అమ్మే వస్తువులకు ఎలాంటి లేబెల్, ఎక్స్ పైరీ డేట్ లేదని అధికారులు తెలిపారు. అలాగే కిచెన్ లో పని చేసే వారు హెడ్ కాప్స్, గ్లౌజ్, యాప్రాన్స్ వేసుకోకుండా పనిచేస్తున్నారని చెప్పారు. కిచెన్ లు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. FSSAI సర్టిఫికెట్స్ ఎక్స్ పైర్ అయినా రెన్యువల్ చేయించుకోకుండా స్వీట్ షాప్స్ నిర్వహిస్తున్నారు. ఇక నుంచి ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని స్వీట్ షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అధికారులు.

# తాత్కాలిక విద్యుత్ ఉద్యోగి హరీష్ కు సహాయం అందించండి

- ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు
- విద్యుత్ షాకు కు గురైన తాత్కాలిక ఉద్యోగి హరీశ్

గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి




రెక్కాడితే గాని డొక్కాడని స్థితి కి చెందిన హరీష్ నిరుపేద కుటుంబానికి చెందినవాడు.చాలీచాలని వేతనమైనా, తనకు తెలిసిన పని నేర్చుకొని తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలని హరీష్ కోరుకున్నాడు.

విద్యుత్ శాఖ తాత్కాలిక ఉద్యోగులను గత నాలుగు సంవత్సరాలు క్రితం తీసుకోగా.. తాత్కాలిక ఉద్యోగిగా హరీష్ సర్దుకున్నాడు. సాంబారి చంద్రశేఖర్ - భూలక్ష్మి దంపతులు, రోజు వారి కూలీలు.

వారి కుమారుడు సాంబారి హరీష్, తల్లిదండ్రులకు తోడుగా ఉండాలని తాత్కాలిక ఉద్యోగిగా చేరిపోయాడు.ఈమేరకు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మెట్ పల్లి పట్టణంలో విద్యుత్ సహాయక తాత్కాలిక ఉద్యోగి గా విధులు నిర్వహిస్తున్నాడు.ఈ నెల12 వ తేదీన బర్దిపూర్ గ్రామంలో విద్యుత్ అంతరాయం కలగగా అప్పటికే విద్యుత్ షాక్ కు గురైన వేములకుర్తి లైన్ మాన్ కొలిపాక రాజు సెలవుల్లో ఉన్న కారణంగా హరీష్ వెళ్ళాడు.

రాజు సెలవుల్లో ఉండడం వల్ల మరమ్మత్తులు చేసేందుకు లైన్ ఇన్స్పెక్టర్ ఫ్రాంక్లిన్, తాత్కాలిక ఉద్యోగులు హరీష్ ,శ్రీకాంత్ ముగ్గురు వెళ్లారు.

విద్యుత్ స్తంభం పైన సమస్య ఉందని హరీష్ ను పైకి ఎక్కి పరిష్కరించాలని లైన్ ఇన్స్పెక్టర్ తెలపడంతో స్తంభం పైకెక్కిన హరీష్ కాసేపటికి షాక్ కొట్టి స్థంభం పై నుండి పడి పోయాడు.

హరీష్ తీవ్ర గాయాల పాలయ్యాడు.

విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ శ్రీ సంగం సాగర్ తోపాటు పలువురు గ్రామస్తులు ఉన్నతాధికారులకు సమాచారం అందించగా, ఇబ్రహీంపట్నం ఎఇ సతీష్ వెంటనే సంఘటనా స్థలానికి వచ్చాడు.

ఏఇ సతీష్ గ్రామంలో లైన్ మరమ్మతుల పరిశీలనలో ఉండడం వల్ల విషయాన్ని తెలపడంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.

గాయపడిన క్షతగాత్రునికి మెట్ పల్లి పట్టణంలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రి కి పంపారు.

ప్రస్తుతం హరీష్ పరిస్థితి దయనీయంగా ఉందని తెలిసింది.

**- హరీష్ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. వైద్య ఖర్చులు భరించే స్థితిలో లేని ఉన్న కుటుంబం అతనిది**

అందుకే తాత్కాలిక ఉద్యోగంలో చేరి, చాలీ చాలని వేతనం తో పనిచేస్తున్నాడు.

**- హరీష్ ను ఆదుకోవాలి.. బిజెపి మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి**

విధి నిర్వహణలో ప్రమాదానికి గురైన హరీష్ ను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిది.

ఎలక్ట్రిక్ డిపార్ట్ మెంట్ తో పాటు,ప్రభుత్వం వెంటనే తగిన సహాయం అందించి హరీష్ ను,అతని కుటుంబాన్ని ఆదుకోవాలని బిజెపి నాయకుడు లింగారెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు.

హరీష్ కు, అతని కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందిచాలని గ్రామ ప్రజలు, సన్నిహితులు కోరుతున్నారు.

**- దాతలు .. సహాయం అందిచాలనుకునే వారు 8500856881 పోన్ పై గూగుల్ పే ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.**

హరీష్,అతని కుటుంబం అందరి సహకారం కొరకు ఎదురుచూస్తున్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట, కరపత్రం ప్రతినిధి జూన్ 15:**
తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జన్మదినం సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు కేక్ కట్ చేసి మండల నాయకులు అభిమానులు కార్యకర్తలతో కలిసి భట్టి విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు పేదల పట్ల ఆయనకు ఉన్న దయ బడుగు బలహీన వర్గాల కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో గొప్పవని ఎమ్మెల్యే ప్రశంసించారు ఆయన ప్రజాస్వామ్య పరిరక్షణకు నిలువెత్తు ప్రతిరూపంగా తెలంగాణను సమానత్వంతో అభివృద్ధి దిశగా తీసుకెళ్తు నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసే నాయకుడని కొనియాడారు ఈ పుట్టినరోజు ఆయనకు ఆరోగ్యంగా దీర్ఘాయుష్షుతో మరెన్నో ప్రజాహిత కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టే శక్తిని కలిగించాలని ఆ దేవుణ్ణి కోరుకుంటున్నానన్నారు.

# ఏరువాక పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి....

**కూసుమంచి,కరపత్రం ప్రతినిధి జూన్ 15:**
కూసుమంచి మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక రైతులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన నాగలితో స్వయంగా దుక్కి దున్ని వ్యవసాయ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా పంటలు సమవృద్ధిగా పండాలని,అధిక దిగుబడులతో రైతులకు లాభాలు గడించాలని గోమాత, భూమాత, ప్రకృతి మాతలకు శాస్త్రోక్తంగా పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ పౌర్ణమి వేడుకలు రైతుల్లో ఉత్సాహం నింపింది.ఈ కార్యక్రక్రంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..పంటలు సమృద్ధిగా పండి అన్నదాతలకు మేలు చేకూరాలని మంత్రి ఆకాంక్షించారు. రైతు దేశానికి వెన్నుముక అని పేర్కొన్నారు. మన పూర్వీకులు ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకునే వారని ప్రస్తుతం అవి కనుమరుగు అవుతున్నాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ భూమికి రుణపడి ఉన్నవారమేనని తెలిపారు. రైతన్న పొలంలో విత్తనాలు వేసిన తర్వాత పంట చేతికి వస్తేనే సకల జీవకోటి ఆకలి తీరుతుందన్నారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, ఎన్ని సౌకర్యాలు వచ్చినా వ్యవసాయం విలువ తెలిసినవారు దానిలోనే కొనసాగుతున్నారని తెలిపారు. పుడమి తల్లి పరిరక్షణకు ఉపయోగపడే సేంద్రియ సాగు వైపు అడుగులు వేసి భూమాత ఆశీస్సులు పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నుపూసల సీతారాములు, సి డి సి ఛైర్మన్ యరబ్రోలు సూర్యనారాయణ రెడ్డి,మాజీ



ఎంపీపీ రామ సహాయం వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్,మాజీ వైస్ ఎంపీపీ బారి శ్రీనివాస్,మాదాసు ఉపేందర్ రావ్,పెండ్ర అంజయ్య, మహమ్మద్ అహ్మద్ అలీ,చెన్ను వెంకటరమణ,బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కొండా మహిపాల్, సేట్రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న డిసిసి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్...



**కామేపల్లి,కరపత్రం ప్రతినిధిజూన్ 15:**
మండలం పండితాపురం గ్రామానికి చెందిన కానుగుల వెంకటేశ్వర్లు -శ్రీలత ల కుమార్తెలు లాస్య శ్రీ, నిత్యశ్రీ ల పుష్పాలంకరణ వేడుక స్థానిక ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని చిరంజీవులను అక్షింతలు వేసి చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ప్రతి ఇంటికి ఆడపిల్లే లక్ష్మీదేవి అని, పుష్పాలంకరణ సమయానికి వచ్చిందంటే తల్లిదండ్రులు ఎంతో సంతోషిస్తారని ప్రతి కన్నతండ్రి కి బాధ్యతలు గుర్తుకు వస్తాయని, అన్నారు. చేరుకున్న బంధుమిత్రులతో ఇష్టా గోష్టి లో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అవుతాయని, ఈనెల చివరికల్లా స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని, పూర్తిస్థాయిలో గ్రామ స్వరాజ్యం రావాలంటే, పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే ఇతర పార్టీల వాళ్లు చెప్పే మాటలు, ప్రలోభాలకు లొంగిపోవద్దని ఎన్ని కష్ట నష్టాలు ఎదురైనా, ఇచ్చిన మాటకు కట్టుబడి రాజకీయాలు కులాలు వర్గాలు కతీతంగా పథకాన్ని అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య,కొమ్మినేని వెంకన్న, పోతనబోయిన ఉపేందర్ పోతనబోయిన వెంకన్న కానుగుల కృష్ణ కానుగుల చిరంజీవి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్...మంత్రి పొంగులేటి...



**కూసుమంచి, కరపత్రం ప్రతినిధి జూన్ 15:**
జూన్ నెలాఖరు లోగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో మండలం వారీగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి స్థానిక సంస్థలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు.

సోమవారం జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించక ఎన్నికల తేదీ పై స్పష్టత ఇస్తామని అన్నారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఆ ఎన్నికలు పూర్తి కాగానే సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు.ఆయా గ్రామాల్లో నాయకుల మధ్య సఖ్యత ఉండాలని కోరారు. నాయకులు ఎవరైనా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఎన్నికలకు రావడానికి 15రోజుల గడువు మాత్రమే ఉందని,నాయకులు సమయస్ఫూర్తిగా వ్యవహరించిన మీ మీ గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు, రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చడం జరిగిందని వాటిని వివరించి,ఓట్లరూపంలో మలుసుకోవాలని తెలిపారు.రాబోవు వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట మొదలుకోని ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా, సన్నాలకు రైతు బోనస్ వారి వారి బ్యాంకు ఖాతాలలో జమా చేయడం జరుగుతుందన్నారు.సంక్షేమ పథకాల ఆవశ్యకతను ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదేనని స్పష్టం చేశారు.మీ మీ గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదు, వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా మీరే చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.....

# కరీంనగర్ అభివృద్ధికి కమిషనర్ మంత్రి భేటీ

- ప్రజల సౌకర్యాల పెంపుదలపై సమాలోచన
- అభివృద్ధి పనులకు వేగం ఇవ్వనున్న కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



**కరపత్రం ప్రతినిధి జూన్ 15:**
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రఫుల్ దేశాయ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను ఆదివారం రోజున మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పౌరసేవల మెరుగుదలపై ఇరువురు చర్చించారు.కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, నగర ప్రజలకు వేగవంతమైన, ఉత్తమ సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. నిధుల సమీకరణ, ప్రాజెక్టుల అమలు, పట్టణ పారిశుధ్యం, రోడ్లు, కెనాల్స్ పునరుద్ధరణ వంటి అంశాల్లో చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వాభివృద్ధి దృష్టితో కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్సిటీగా తీర్చిదిద్దే దిశగా కమిషనర్తో కలిసి పనిచేస్తామన్నారు. ప్రజల అవసరాలపై శ్రద్ధ వహించి పారదర్శక పాలనను కల్పించాలని సూచించారు.

# షేక్ నజిత్ మియా కు నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**పాలేరు, కరపత్రం ప్రతినిధి జూన్ 14:**
ఎదులాపురం మున్సిపాలిటీ, పరిధిలోని జలగం నగర్ కి చెందిన షేక్.నజిత్ మియా (63),ఈ రోజు అనారోగ్య కారణాలతో వారి స్వగృహం నందు మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం జలగం నగర్ నందు మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య,నాగయ్య,సాయి,అబ్దుల్, గోరే, కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది

**సూర్యాపేట జిల్లా కరపత్రం ప్రతినిధి జూన్ 15**
యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ జీవితములో యోగా నేర్చుకొని ఆనందంగా ఉండాలని ఉండ్రుగొండ గిరి దుర్గం చైర్మెన్ డాక్టర్ ఊర రామమూర్తి తెలిపారు.ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడపాపిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ముందస్తు 11 వ అంతర్జాతీయ యోగ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లోమానసిక, శ్వాసకు సంబంధించిన చాలామంది ఇబ్బంది పడుతున్నారు ప్రతి వ్యక్తికి వ్యాయామం గాని యోగా గాని చేయడం ద్వారా కండరాలు కదలిక వచ్చేసి శ్వాసకు సంబందించిన ఇబ్బంది లేకుండా శరీరంలోని ప్రతి రక్త కణాలకు రక్త ప్రసరణ జరుగుతుందని చెప్పడం జరిగింది. ధ్యానం చేయడం ద్వారా కూడా ప్రశాంతత ఏర్పడుతుందని సమ బ్యాలెన్స్ తో ఆరోగ్యంగాఉండగలుగుతామని,సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే ఏ పని అయిన సంతోషంగా చేసుకోగలుగుతామని తెలిపారు. మొదట మనం తర్వాత కుటుంబం తర్వాత గ్రామం, పట్టణం, రాష్ట్రం దేశం ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్య వంత మైన దేశంగా ఏర్పడుతుందని తెలిపారూ .మనకు సంపాదనే ముఖ్యం కాకుండా ఆరోగ్యాన్ని సైతం సంపాదించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా యోగ సాధకులు ఆసనాలతో, లాఫింగ్ తో, ఆనందతాండవంతో, సూర్య నమస్కారాలు, యోగ డాన్స్ చేస్తూ సంతోషపరచడం జరిగినది. ఈ కార్య క్రమంలో దంత వైద్యులు నిర్మల్ కుమార్, ఆయుర్వేదిక్ ఆయుష్ శాఖ అధికారి రాంప్రసాద్, సంత్ నిరంకార్




సంస్థ సూర్యాపేట అధ్యక్షురాలు కడారీ సరళ యోగ గురువు చాడ పాపిరెడ్డి తో పాటు సాధకులు భాస్కర చారి,సుదర్శన్ రెడ్డి,సుధాకర్, శేఖర్, మల్లారెడ్డి, గోరంట్ల శ్రీనివాస్, మమత, కళ్యాణి జ్యోతి,మంజుల, పద్మ, సుజాత, శ్రీదేవి, దివ్య, ఉమా, రజిత, బాణాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి మురళీకృష్ణ, ధనలక్ష్మి, అనిత, కవిత, కృష్ణారెడ్డి,అశోక్ రెడ్డి, మొదలగు వారు పాల్గొన్నారు.

# రామన్న పాలెం గ్రామం లో దశ దీన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న..డాక్టర్ మట్టా దయానంద్...



**వేంసూరు,కరపత్రం ప్రతినిధి జూన్15'**
మండలం – రామన్న పాలెం గ్రామం లో – కొత్తూరీ రాజేందర్ నాయనమ్మ కీ "శే "లు కొత్తూరీ సరోజినీ దశ దీన కర్మ కు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్..ఈ కార్యక్రమం లో సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సోమిరెడ్డి,వేంసూరు మండలం, రామన్న పాలెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అహింసాయుత మహా కరుణ శాకాహార ర్యాలీ





**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
ఈరోజు నందిపేట్ మండలం వెల్మల్ గ్రామంలో పి ఎస్ ఎస్ ఎమ్ పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ జిల్లా నిర్వహణ లో వెల్మల్ ధ్యాన బంధువుల ఆధ్వర్యంలో అహింసాయుత మహాకరుణ శాఖాహార ర్యాలీ ఆనంద ఆదివారం ధ్యాన జ్ఞాన కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించడం జరిగింది.గ్రామంలో ప్రధాన వీధుల గుండా తిరుగుతూ మూగజీవాలను సంరక్షించాలని,మూగజీవుల్ని ప్రేమించాలని, మానవుల ఆహారం శాఖాహారమేనని, శాకాహారమే శ్రేయస్కారమని ఏ జీవిని చంపే హక్కు ఎవరికీ లేదని ప్రాణం పోసే శక్తి లేనప్పుడు ప్రాణం తీసే హక్కు లేదని ప్రతి ఒక్కరు శాకాహారమే భుజించాలని నినాదాలు చేస్తూ గ్రామంలో అద్భుతంగా ర్యాలీ నిర్వహించారు పిరమిడ్ మాస్టర్లు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘంలో ఏర్పాటు చేసిన ధ్యాన జ్ఞాన కార్యక్రమంలో భాగంగా పి ఎస్ ఎస్ ఎమ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ నిజాంబాద్ జిల్లాలో ప్రజలందరూ ధ్యానం చేయాలని శాకాహారం భుజించాలని పిరమిడ్ ధ్యానమందిరాలు నిర్మించి ధ్యానవంతులు జ్ఞానవంతులు కావాలని ప్రజలందరినీ మేలుకొలుపుతూ ఈ ధ్యాన జ్ఞాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ ఆధునిక యుగంలో మానసిక ప్రశాంతత కొరకు, సంతోషంగా ఆనందంగా జీవించడం కొరకు ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలన్నారు.ఈ ధ్యాన జ్ఞాన కార్యక్రమంలో సుమారు 600 పైగా ధ్యానులు పాల్గొన్నారు.వచ్చిన వారందరికీ ఉదయం అల్పాహారం మధ్యాహ్నం ధ్యానామృతాన్ని అందజేయడం జరిగింది.ఇది ధ్యాన జ్ఞాన కార్యక్రమంలో శాకాహార ర్యాలీలో పి ఎస్ ఎస్ ఎమ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు మామిడి లక్ష్మారెడ్డి, ప్రధాన సలహాదారులు బొడ్డు దయానంద్, సభ్యులు గోవురు వడ్డెన్న యాదవ్, మల్లారం సాయినాథ్, పిరమిడ్ మాస్టర్లు నాగ భూమన్న, కండెల గంగాధర్, సుంక భోజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించిన నాయకులు



**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కరపత్రం ప్రతినిధి జూన్ 15**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని పదో వార్డ్ రెడ్డి బజార్ లో ఫాదర్స్ డే సందర్భంగా ఆదివారం ఫాదర్స్ డే వేడుకలను మాజీ కౌన్సిలర్ గుండా ఫణి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా చిట్యాల అమర్ నాథ్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి తండ్రులందరికీ పితృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు తమ పిల్లల ఉన్నతికి ఎంతగానో కృషి చేస్తున్న తల్లిదండ్రులందరికి పిల్లలు సర్వదా ఋణపడి ఉండాలని వృద్ధాప్యం లో అ%శీ% డగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో దేవరం శ్రీనివాస్ రెడ్డి నాతాళమోహన్ రెడ్డి వెంకట్ రెడ్డి దేవర నర్సిరెడ్డి రాంరెడ్డి సంజీవరెడ్డి దేవరం రాంరెడ్డి పుల్లారెడ్డి రామనరసింహరెడ్డి వెంకటరెడ్డి అభిషేక్ ప్రవీణ్ మహేందర్ సాయి పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు

**తిరుమలాయపాలెం, కరపత్రం ప్రతినిధి జూన్ 15:**
తిరుమలాయపాలెం మండలం నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పడిన సందర్భంగా..కమిటీ సభ్యులు,ఆదివారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈనెల 20వ తేదీ శుక్రవారం, మండలంలోని, తెట్టెలపాడు-కేశవాపురం క్రాస్ రోడ్డులోగల అనూష గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు, జరుగు నూతన ప్రెస్ క్లబ్ కమిటీ పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటిని హాజరుకావాలని,కమిటీ సభ్యులు కూసుమంచి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఆహ్వాన పత్రిక అందించారు.అనంతరం మంత్రి పొంగులేటి ని శాలువతో సత్కరించి పూల బోకే అందించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి స్పందిస్తూ ప్రెస్ క్లబ్ పరిచయ కార్యక్రమానికి తప్పక హాజరవుతానని కమిటీ సభ్యులకి తెలిపారు.ఈ



కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పసలాది సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు కోశాధికారి ఉబ్బని సుందర్ రావు,ఉపాధ్యక్షులు పోలెపొంగు నాగరాజు, కూరపాటి విజయ్,సహాయక కార్యదర్శులు గాదరి బాబు,కొలిశెట్టి వేణు,యడవల్లి నాగరాజు,ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ, కమిటీ సభ్యులు మేకల రాజు పదముత్తం కనకరాజు,కామల్ల వీరయ్య, కూరపాటి ఉపేందర్, మెట్టు రుద్ర రాజు,బ్రమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట)**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కజన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణం లోని పాత అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎరబెల్లి రాజేశ్వర్ రావు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంచారు. ఈ జన్మ దిన వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, జిల్లా నాయకులు గూడెపు సారంగపాణి, కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, ప్రజా ప్రతినిధుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



**కోదాడ కరపత్రం ప్రతినిధి జూన్ 15**
కళా ప్రపూర్ణ పద్మ విభూషణ్ డాక్టర్.మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరిగే సామాజిక సేవ కార్యక్రమాల బ్రోచర్లను ఆదివారం నాడు చిరంజీవి యువత సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో కోదాడలోని ఎమ్ ఎల్ ఏ క్యాంపు కార్యాలయం నందు స్థానిక శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ చిరంజీవి అభిమానులు సామాజిక సేవలో విరివిగా పాల్గొనాలని రక్తదానం నేతదానం లాంటి సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.విశిష్ట అతిథిగా విచ్చేసిన అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్ మాట్లాడుతూ రక్తం అవసరమైన నిరుపేద రోగులకు చిరంజీవి అభిమాన సంఘ నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారని,పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటుటలో కూడా భాగస్వాములు అవుతున్నారని, పలు సామాజిక,సంక్షేమ కార్యక్రమంలో ముందుంటారని తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా చిరంజీవి యువత నాయకులు ఓరుగంటి పాండు,అబ్బీమల్ల.రవి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఎగరవేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పార్లమెంట్ కార్యాలయంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జాతీయ జెండా ఎగరవేశారు..ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు బొడిగే శోభక్క, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,బీజేపీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.